
# కొంత నీడ

మహమూద్



ఇంట్లో అడుగు పెడుతూనే బాంబులాంటి వార్త వినాల్సొస్తుందని అనుకోలేదతను. కోడలు చెబుతున్నది విని అదురుపాటులో చాలాసేపు వుండిపోయాడు యాభై ఏళ్ళ ఖాసిం.

''ఎప్పుడొచ్చి పొయినాడు?'' కాసేపటికి తేరుకుని అడిగాడు.

''పొద్దున్నే. మీరింట్లోనించి పోయినాక'' సమాధానమిచ్చింది కోడలు ఫాతిమా.

ఈ విషయంలో మామయ్య పరిస్థితీ, వినబోయే భర్త పరిస్థితీ ఎలా వుండబోతుందో ముందే ఊహించిందామె. ఖాసిం ముఖ కవళికల్లో కన్పిస్తున్న ఆందోళన ఆ విషయాన్ని రుజువు చేసింది.

బక్కగా, పలచగా, కన్నులు పీక్కుపోయి ముసలితనం బాగా కనిపించే ఖాసిం ముఖం ఇప్పుడింకా పాలిపోయి వుంది.

జరగకూడనిదేదో ఖాసింకు జరిగినట్టు ఇట్టే అర్థమౌతుంది. అతన్నలా చూస్తే!

ఫాతిమాకు అతన్ని చూసి 'పాపం' అనిపించింది.

''ఇప్పుడంటే ఇప్పుడు కొంప ఎట్లా ఖాళీ చేస్తామో నువ్వడగల్యా?'' మళ్ళీ ప్రశ్నించాడామెను ఖాసీం.

''ఎందుకడగల్యా. ఈ ఇల్లు పగలగొట్టి ఈడ్నే కొత్త మిద్దెలు బేస్తాడంటా. అందుకే ఖాళీ చేయమంటాన్నాడు. ఐదు రోజుల్లో ఖాళీ చేయమని చెప్పినాడు'' అందామె.

''ఐదు రోజుల్లో'' అన్న మాట ఖాసీంకు ఇంతా ఇబ్బందికి గురిచేసింది. ఇంటి ఓనరు రహంతుల్లా మీద కోపం సర్రున లేచింది.

ఇంత తక్కువ సమయంలో ఇల్లు చూసుకోవడం అంత సులువు కాదు.

ప్రొద్దుటూర్లో ఇల్లు దొరకడం ఒక ఎత్తైతే బాడుగ కట్టడం ఒక ఎత్తు. ఖాసీం లాంటి సన్నప్రాణాన్ని ఇంకా సన్నబార్చే సంగతిది. అన్నింటికంటే మించి ఆ ఇంటితో ఖాసింకున్న అనుబంధం మాటల్లో చెప్పలేనిది. ఆ అనుబంధం ఎంత గాఢమైందంటే ఖాసిం జీవితమంత!

* * *

''ఇంటి ఓనరు రహంతుల్లా చానా కటువైన మనిషి. ఆయప్పతో ఎట్లా మాట్లాడాలబ్బా? ఎట్లా మాట్లాడితే ఆయప్ప నన్నూ, నా గోడునూ పట్టించుకుంటాడూ? ఇంటిబాడుగ ఇయ్యడం ఒకటీ రెండ్రోజులు ఆలస్యమైతేనే మీద పడి కరుస్తాడే.. అట్లాంటోడి చెవులకు నా మాటలు ఆన్తాయా? నా బాధ తెలుస్తాదా? ఎన్ని ఏండ్లయ్యింది ఈ ఇంట్లో చేరి! ఎప్పుడో చిన్నప్పుడు అమ్మ నాయన్తో సొంతూరు ఇడిసిపెట్టి ఈడికొచ్చినాం. అప్పుడు తనకు అయిదేళ్ళు. బతుకుతెరువు ఎతుక్కుంటూ చానా కుటుంబాలు వనిపెంట ఇడిసిపెట్టి ప్రొద్దుటూరొచ్చినాం. అంతా కాయాకష్టం చేసుకునేటోళ్ళమే. అప్పట్నించి ఈ ఇంట్లోనే మేం బతికినాం. కష్టాలో.. నష్టాలో.. బాధలో.. కన్నీళ్ళో.. భరించినాం. ఇన్నేళ్ళకు ఇట్లా నడిమధ్యాన ఇల్లొదిలి పోవాల్సొస్తుందని ఏ పొద్దూ అనుకోలా'' అంతరంగంలో సుడులు తిరుగుతున్న దుఃఖం ఖాసిం కళ్ళనుంచి కన్నీళ్ళలా బయటపడింది.

మామయ్య మౌనంగా వుండడం గమనించి ఖాసిం లోలోపల ఎంత బాధపడుతున్నాడో అర్థమైంది ఫాతిమాకు.

ఖాసిం ఆ ఇంట్లో అడుగుపెట్టినప్పుడు అదొక బోదకొట్టం. అతడి తండ్రి ఖాసింకు యుక్తవయసు వచ్చేనాటికి ఆ పాకను సిమెంటు రేకులతో కప్పి ఇళ్ళనిపించి ఖాసిం పరం చేశాడు. ఆ పాకను ఖాసిం తండ్రి రహంతుల్లా తండ్రి నుంచి ఇరవై రూపాయల అద్దెకు తీసుకున్నట్టు చాలా సందర్భాల్లో అనేవాడు ఖాసింతో. ఆ అద్దె ఇప్పుడు ఆరొందలైంది.

ఆ ఇల్లు ఖాసింకు జ్ఞాపకాల ఖజానా. ఆ జ్ఞాపకాల్లో ఎక్కువపాలు దుఃఖం అక్కడక్కడా ఓ సంతోషపు తునక తళుక్కుమంటుంది. బతుకు తాలూకు కష్టం ఎంత ఇబ్బంది పెట్టినా ఖాసిం ఆ గూటిలోనే సేదదీరుతాడు.

తల్లిదండ్రులు కాలం చేసిన తర్వాత, ఇద్దరు చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేసి తండ్రి తనపై పెట్టిన బాధ్యతను పరిపూర్తి చేసుకున్నాడు. అందుకోసం ఖాసిం పడ్డ శ్రమ తక్కువ కాదు. ఆ బాధ్యతలో భాగంగా తన యవ్వనం లోంచి కొంత కాలాన్ని కూడా వదులుకున్నాడు ఖాసిం. ఖాసింకు తన పెళ్ళినాటికి మూడు పదుల పైమాటే వయసు. కానీ చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేశానన్న తృప్తి ఖాసింకుంది. ఇప్పుడు ఇంటికి కోడలు కూడా వచ్చింది ఫాతిమా రూపంలో. అన్నీ ఆ ఇంట్లోనే.

* * *

ఇంటిబయట నిలబెట్టిన తోపుడు బండిలో వ్యాపారమయ్యాక మిగిలిన కూరగాయలు లోపలికి తీసుకొచ్చి పడేసి, ఇంటి ఓనరు రహంతుల్లా వద్దకు బయలుదేరాడు ఖాసిం.

దారి పొడవునా ఎన్నో ఆలోచనలు. అక్కడక్కడా ఖాసింను పలకరిస్తున్న పరిచయస్థులను కూడా పట్టించుకునే స్థితిలో లేడతను.

రహంతుల్లా ఇంటివద్దకు వచ్చి ''రహంతుల్లా భై'' అంటూ బిగ్గరగా పిలిచాడు. ఆ పిలుపులో ఇంతకు మునుపులా గౌరవం, మార్దవం లేవు. అదే స్థానంలో కొంత కోపం, కాస్త ఆవేశం ప్రకటితమయ్యాయి. రహంతుల్లా వాకిట్లో వచ్చి ఖాసింను రమ్మన్నట్టు సైగచేశాడు.

రహంతుల్లా ఖాసింను లోపలికి రమ్మన్న పద్ధతే నచ్చలేదు ఖాసింకు. పైగా రహంతుల్లా ఇంత క్రూరంగా ఏరోజూ కనపడలేదు.

రహంతుల్లా తండ్రి బుడెన్ సాహెబ్ గొప్ప మనిషని ప్రతీతి. తన తండ్రికి మంచి నేస్తమనీ, ఆ కారణం చేతనే తను ఇన్నాళ్ళూ ఇంట్లో ఉండగలిగాననీ ఖాసిం నమ్ముతూ వచ్చాడు. రహంతుల్లా తన తండ్రి మిగిల్చి పోయిన ఆస్తినీ, ఐశ్వర్యాన్నీ, వ్యాపారాన్ని బాగా విస్తరిస్తూ, స్థిరాస్తులను బాగా పెంచుకున్నాడనీ ఖాసింకు తెలియంది కాదు. అది ఇప్పుడు తన దాకా పాకిందని అర్థమవుతూనే వుంది. ఆక్టోపస్ లాంటి రహంతుల్లా ముందు ఖాసిం బురదమట్టి లాంటోడు.

రహంతుల్లాను అనుసరించాడు ఖాసిం.

అదొక పెద్ద హాలు. ఆ గదిని బట్టే ఇల్లు ఎంత విశాలమైందో అర్థం చేసుకోవచ్చు. గోడలకు బ్రహ్మాండమైన రంగులూ, కిటికీలకు ఖరీదైన పరదాలూ, గోడలపై వేలాడుతూ పెద్ద పెద్ద సీనరీలూ, భూమిపై మెత్తటి తివాచీ... రహంతుల్లా ఆర్థిక స్థోమతను సూచిస్తున్నాయి.

ఆ గదిలో టేబుల్మీద ఓ పెద్ద కాగితాన్ని పెట్టుకుని దానివైపే తీక్షణంగా చూస్తూ రహంతుల్లా అల్లుడు ఇద్దరి రాకను చూసి కాగితం మడతపెట్టి లోపలకెళ్ళిపోయాడు.

''నా అల్లుడు తెలుసు కదా. ఇంజనీరు'' అన్నాడు రహంతుల్లా.

''ఎందుకు తెల్దు భై. పెళ్ళికి నేనే కదా కూరగాయలు సప్లై చేసిందీ'' వివరణ ఇచ్చాడు ఖాసిం.

''చెప్పు. ఖాసిం ఏం విషయం?'' అడిగాడు రహంతుల్లా.

ఖాసింను కూర్చోమని కూడా ఆహ్వానించకుండా అక్కడే నిలబెట్టాడు రహంతుల్లా.

ఖాసిం వాకిలి వద్దే నిలబడి ''ఇల్లు ఖాళీ చేయమన్నారంటా?'' అని అడిగాడు.

''ఎందుకు ఖాళీ చేయమన్నారో చెప్పు'' అన్న అర్థం స్ఫురించేటట్టు ఆ పదాలను వత్తి పలికాడతను.

ఖాసిం అడిగిన తీరుకు తగ్గట్టే రహంతుల్లా ''అవును'' అంటూ చాలా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు.

రహంతుల్లా కూర్చున్న ఖరీదైన సోఫామీద నుంచి ఖాసిం నిలబడివున్న స్థానం వైపు చూస్తే ఖాసిం చాలా 'చిన్న'గా కన్పిస్తున్నాడు రహంతుల్లాకు.

రహంతుల్లా కూర్చున్న సోఫా వెనుక పెద్ద మక్కా ఫోటో వుంది. దానిమీద పడ్డాయి ఖాసిం కళ్ళు అప్రయత్నంగా.

అది గమనించిన రహంతుల్లా అదోరకంగా నవ్వుతూ ''బాగుంది కదూ. ఈ మధ్యనే కొన్నాం'' అన్నాడు గర్వం ధ్వనిస్తున్న గొంతులో.

ఆ మాటల్లో ధ్వనించిన 'డబ్బు మదం' ఖాసింకు రహంతుల్లా మీద విపరీతమైన కోపాన్ని కల్గించింది.

రహంతుల్లా తండ్రి బుడెన్ సాహెబ్ గొప్ప మనిషని ప్రతీతి. తన తండ్రికి మంచి నేస్తమనీ, ఆ కారణం చేతనే తను ఇన్నాళ్ళూ ఇంట్లో ఉండగలిగాననీ ఖాసిం నమ్ముతూ వచ్చాడు. రహంతుల్లా తన తండ్రి మిగిల్చి పోయిన ఆస్తినీ, ఐశ్వర్యాన్నీ, వ్యాపారాన్ని బాగా విస్తరిస్తూ, స్థిరాస్తులను బాగా పెంచుకున్నాడనీ ఖాసింకు తెలియంది కాదు. అది ఇప్పుడు తనదాకా పాకిందని అర్థమవుతూనే వుంది. ఆక్టోపస్ లాంటి రహంతుల్లా ముందు ఖాసిం బురదమట్టి లాంటోడు. రహంతుల్లా లాంటి వ్యాపారస్థుడి ఆస్తి సూత్రాలు ఖాసింకు ఏ మాత్రం తెలుసున్నా అక్కడికి వచ్చేవాడు కాదు. మనిషిలో సాధారణంగా కలిగే స్పందనకూ, ఆ ఇల్లు రహంతుల్లాదేనని తెలిసినా అతని ఆస్తిలో భాగమని తెలిసినా ఇంటిపై వుండే మమకారం అతన్నలా ఈడ్చుకొచ్చింది.

''ఐదు రోజుల్లోగా ఇల్లు ఖాళీ చేసెయ్. ఖచ్చితంగా ఐదో రోజు పని మొదలు పెట్టాల'' అన్నాడు రహంతుల్లా.

''ఇంత తొందరగా అయితే కష్టం భై! మీరు ఒక నెల ముందన్నా చెప్పక పోతిరి...'' అంటూ నసిగాడు ఖాసిం.

''ఎట్లా చేస్తావో, ఏమో. సమయమట్లా వచ్చింది. ఈ పనిమీదనే అల్లుణ్ని పిలిపించుకున్యా. ఆయన్ని ఇబ్బంది పెట్టమంటావా?'' అంటూ ఎదురు ప్రశ్న వేశాడు రహంతుల్లా.

''నా పిల్లప్పట్నించి వుంటున్నా. నా జీవితమంతా ఆ ఇంట్లోనే గడిపినా. నడిమధ్యాన ఇల్లొదలాలంటే..'' ఖాసిం గొంతులోంచి మాట పెగల్లా.

''మా ఇంట్లో వచ్చి వుండు. వుంటావా? చెప్తాంటే అర్థం కాల్యా. నీకు సవాలక్ష వుంటాయి.. నాకు దాంతో ఏమి? అది నా ఇల్లు నా ఇష్టం. నీ ఇబ్బందులన్నీ నేను మోయాల్నా. లేకపోతే ఇన్నాళ్ళ నుంచి నువ్వీడనే వుండావు కాబట్టి ఇల్లు నీకు రాసియాల్నా'' అంటూ విరుచుకుపడ్డాడు రహంతుల్లా. అతనన్న ప్రతి మాటా బాణంలా ఖాసిం గుండెలను చీల్చిపడేసింది.

ఆస్తులు పెంచుకోవడమే పనిగా పెట్టుకున్న రహంతుల్లాకు ఖాసింలాంటి వాళ్ళు ఇల్లు ఖాళీ చేయాలంటే ఎదురయ్యే సమస్యలు అర్థం కావు అని రహంతుల్లా మాటల వల్ల బోధపడింది ఖాసింకు.

తల దించుకుని '' ఇక వీనితో మాట్లాడి లాభం లేదనుకుని వెనుదిరిగాడు ఖాసిం.

తన చిన్నప్పుడు బుడెన్ సాహెబ్ ఎక్కడ కనపడినా, ఎవరికి తారసపడినా గౌరవంగా ఆయనకు సలాం కొట్టే సందర్భాలూ, రంజాన్, బక్రీద్ పండగలప్పుడు టంచనుగా ఖాసిం తండ్రికి ఒక తువ్వాలు, ఒక పంచె కానుకగా ఇచ్చే సందర్భాలూ గుర్తొచ్చాయి. ఆయన నవ్వు ముఖం గుర్తొచ్చి ''బీదవాళ్ళంటే ఆయప్పకెంత అభిమానం. ఆయప్ప బతికి వుంటే నాకిట్లాంటి రోజు చూడాల్సి వచ్చేదా? పెద్దాయన నక్షత్రాలు నిండిన ఆకాశం. కొడుకు ఓ బండరాయి'' అనుకుంటూ ఇంటికి చేరాడు ఖాసిం.

* * *

ఫాతిమా వంట చేస్తోంది. మామయ్య రాకను చూసి అక్కడ్నించి లేచి వచ్చి మంచం పరిచింది.

మంచమ్మీద కూలబడుతూ ''అబ్దుల్ ఇంటికి రాలా'' కొడుకు గురించి ఆరా తీశాడు ఖాసిం.

''లేదు మామయ్యా. పొద్దున బండి తీసుకుని పోయిందే'' సమాధానమిచ్చింది ఫాతిమా.

''కూరగాయలు అయిపోయినాయో లేదో? ఎంతో కొంత వ్యాపారం చేయందే ఇంటికి రాడు. వెతుకుదామా యాడుండాడో ఏమో. లేచి వెళ్ళి వెతకాలంటే బద్ధకమేసి విరమించుకున్నాడు ఖాసిం. మాట్లాడిన నాలుగు మాటలకే ఓ పెద్ద యుద్ధం చేసినంత శక్తిని కోల్పోయాడు ఖాసిం రహంతుల్లా వద్ద.

మంచమ్మీద పడుకొని ఇంటికప్పుకేసి చూస్తున్నాడు. జ్ఞాపకాలు మనసులో రొద పెడుతున్నాయి. అతని భార్య గుర్తొచ్చింది. ఇంట్లో ఇదే మంచమ్మీద ప్రాణాలొదిలింది. తనకూ, తన చేతులకూ, తన శ్రమకూ, తన బాధలకూ ఒకటేమిటి బతికినన్నాళ్ళు సగమై బతికింది. అనారోగ్యం పాలైంది. చచ్చిపోయింది. ఆమె తిరుగాడిన ఇల్లు.. ఆమె పురుడుపోసుకున్న... ఇల్లు.. ఎదురుగా గోడమీద మసకబారి మా జ్ఞాపకాలను ఏ బండ్లో ఏసుకు పోతావు? అని ప్రశ్నిస్తున్నట్టుంది. ఉన్నపళంగా మంచమ్మీంచి లేచాడు.

బయటికొచ్చి తోపుడు బండిని ఆనుకుని నిలబడ్డాడు. దూరంగా ఆ వీధిలో అన్ని ఇళ్ళకంటే పెద్దిగా రహంతుల్లా ఇల్లు. పెద్ద రక్కసిలా తనను మింగేయడానికొస్తున్నట్టు అనిపించింది ఖాసింకు.

నోరు ఎండిపోయినట్టు ఒకటే దాహం. దాంతో పాటు కొంత ఆయాసం. మళ్ళీ ఇంట్లోకి వెళ్ళాడు. కోడలిని ఒక గ్లాసు నీళ్ళిమ్మని అడిగాడు. నీళ్ళు గటగటా తాగేశాడు. చేత్తోనే నోరు తుడుచుకున్నాడు. మామయ్య వైపు జాలిగా చూస్తూ ''పండుకుంటారా మామయ్యా?'' అనడిగింది ఫాతిమా.

''ఊహు'' అనేసి బయటికొచ్చాడు.

బండిమీద కూర్చున్నాడు. ఇంటివైపు ఓ సారి తలతిప్పి చూశాడు. పాతబడిపోయిన చెక్కలతో ఒక్క తన్ను తన్నితే ఊడిపోయే వాకిలి. దాని చుట్టూ బంకమన్నుతో ఇరుపక్కల ఇండ్లమధ్య కుచించుకుపోయినట్టున్న గోడలు.. తన తండ్రి స్వహస్తాలతో ఆ గోడ నిర్మించినపుడు తనూ పక్కనే వున్నాడు. బంకమన్ను రోడ్డు మధ్యలో కుప్పగా పోసి కాళ్ళతో తొక్కుతూ తండ్రి తనవైపు చూస్తూ ''వారే ఖాసిం! నువ్వు పెద్దోనివయ్యాక దీనికంటే పెద్ద ఇల్లు కట్టాల'' అనడం దానికి తను గబగబా తలూపడం గుర్తొచ్చింది. దరిద్రం జీవితాంతం వెనువెంటనే వుంటే ఇల్లేం కడతాడూ? వున్న ఇల్లూ తన స్వంతం కాదు.

ఖాసింకు అక్కడ ఇక నిలవబుద్ధి కాలేదు. అక్కడ్నించి బయలుదేరాడు. కళ్ళు ఎర్రగా మాడిపోయాయి. గుండె దడ పెరుగుతోంది. అప్పటిదాకా లేని అసహనం, కోపం, బలహీనత ఒకేసారి ఆవరించాయి. వీధి చివరికొచ్చి నిలబడ్డాడు.

అబ్దుల్ ఎక్కడెక్కడ కూరగాయలమ్మో... కూరగాయలు అని అరుచుకుంటూ తిరుగుతున్నాడో ఏమో! వాడెక్కడున్నా దొరికితే గట్టిగా కౌగిలించుకుని భోరున ఏడ్వాలని వుంది ఖాసింకు.

జేబులో నుంచి బీడీ తీసి వెలిగించాడు. గుండెల దాకా, అక్కడ్నించి ఊపిరితిత్తుల దాకా, అక్కడ్నించి కడుపులోకి పొగ దిగేటట్టు ఒక్క దమ్ము లాగి ఒదిలాడు.

మంచమ్మీద పడుకొని ఇంటికప్పుకేసి చూస్తున్నాడు. జ్ఞాపకాలు మనసులో రొద పెడుతున్నాయి. అతని భార్య గుర్తొచ్చింది. ఇంట్లో ఇదే మంచమ్మీద ప్రాణాలొదిలింది. తనకూ, తన చేతులకూ, తన శ్రమకూ, తన బాధలకూ ఒకటేమిటి బతికినన్నాళ్ళు సగమై బతికింది. అనారోగ్యం పాలైంది. చచ్చిపోయింది. ఆమె తిరుగాడిన ఇల్లు.. ఆమె పురుడుపోసుకున్న... ఇల్లు.. ఎదురుగా గోడమీద మసకబారి మా జ్ఞాపకాలను ఏ బండ్లో ఏసుకు పోతావు? అని ప్రశ్నిస్తున్నట్టుంది. ఉన్నపళంగా మంచమ్మీంచి లేచాడు.

అనేకానేక ఆలోచనల ధాటికి సలపరమెక్కిన మెదడు సలపరం కాస్త తగ్గింది. మళ్ళీ దమ్ము మీద దమ్ము లాగి ఒదిలాడు. అలా చేస్తుంటే ఉచ్ఛ్వాస నిశ్వాసల్లోంచి అసహనం ఎక్కుతూ దిగుతున్నట్టనిపించింది. అలాగే దమ్ము కొట్టుకుంటూ ఆ చివర నుంచి ఇంటివైపు చూశాడు. ఆ దూరం నించి ఇల్లు అస్పష్టంగా కనిపిస్తోంది. ఇంటి గుమ్మం ముందు గోడకు ఒక చేయి ఆన్చి ఠీవిగా.. ఇది నా ఇల్లురా.. నా సొత్తురా.. నా ఆస్తిరా.. అంటున్నట్టు అనిపించింది ఖాసింకు.

''నిజమే కదా. ఆ ఇల్లు వాని సొత్తే. నాదేముంది బీదనాకొడుకుని. యాడైనా సర్దుకుంటా. వాని ఇల్లని తెలిసీ నేనెందుకు మమకారం పెంచుకోవాలా? అయినా ఇన్ని రోజులూ అది వేరేవాళ్ళ సొత్తు అని నాకెందుకు అనిపించల్యా. అట్టా అనుకుని వుంటే ఈరోజు ఇట్లా బాధపడేటోన్నా అని మనసుకు సర్ది చెప్పే ప్రయత్నం చేశాడు. అయితే రహంతుల్లా ఇంట్లో చేసిన అవమానం హృదయాన్నింకా మెలిపెడ్తూనే వుంది. రహంతుల్లా మీద కోపమూ, అసహ్యమూ కలగలిసిన భావమొకటి పదునెక్కుతూ వుంది.

''ఎప్పట్నుంచో ఈడ వుంటున్నా. ఏ రోజైనా ఇబ్బంది పెట్నానా? బుడెన్ సాహెబ్ మా నాయనకు పాతబడిన కొట్టం ఇచ్చినాడు. మా నాయన తన రెక్కల కష్టంతో దాన్ని 'ఇంటి'గా మార్చినాడు. ఎన్ని కష్టాలొచ్చిన బాడుగ కడ్తానె వున్నాం కదా. ఎంత బాధలూ, ఎంత దరిద్రంలో వున్నా ఈ ఇల్లే కదా మాకు నీడనిస్తావుండేది. ఇప్పుడీనికి ఏం అవసరమొచ్చిందీ మా నీడను మా నుంచి లాక్కోడానికి. ఈ నా కొడుక్కు ఊరంతా కొంపలున్నాయ్, ఆస్తులున్నాయ్, వ్యాపారాలున్నాయ్. ఇంకెంత కావాలా ఈని గోరి కట్టుకోడానికి'' అని మనసులోనే రహంతుల్లాకు ఒక గోరీ కట్టేసేడు ఖాసిం.

ఇంటివద్దకు వచ్చి నిలబడ్డాడు. ఇల్లు ఎప్పటిలాగే రా! బిడ్డా రా! అంటూ ఆహ్వానిస్తున్నట్టు బండి ఎప్పటి లాగే రా! నా మీద కూర్చొని సేదతీరు అంటున్నట్టున్నాయి.

ఎదురుగా కుల్సుం ఖాలా రోజులాగే బోరింగు దగ్గర నీళ్ళు కొట్టుకుంటూ వుంది.

సన్నగా, పొడుగ్గా బక్కచిక్కిన రోగిలాగున్న ఆ వీధిలో అక్కడక్కడ పిల్లలు గుంపులు గుంపులుగా ఆడుకుంటున్నారు. కేకలేస్తూ గాలిలోకి ఏవో వస్తువులు విసురుకుంటున్నారు. ఆ దృశ్యాన్ని అలా చూస్తుంటే ఖాసిం బాల్యం తన ఎదురొచ్చి నిలబడ్డట్టయ్యింది. '' ఈ గల్లీలోనే నేను గాలిపటం మాదిరి ఎగిరింది. రంగు రంగుల బంతుల్లాంటి 'దోస్త్'లతో గెంతులేసింది. గోళీ గుండ్లాడింది. స్నేహాలు చేసింది. అప్పుడప్పుడు కొట్లాడింది. అప్పుడిక్కడ రోడ్లు యాడున్నాయ్? అంతా మన్నే. రోజంతా మన్నులో దొర్లాడి దుమ్ము కొట్టుకుని ఇంటికి పోతే.. అమ్మ నెత్తి మీద మొటిక్కాయ వేసి స్నానం చేయించేది. అప్పుడు కంట్లో సబ్బుపడి 'అబ్బా' అని కళ్ళు తుడుచుకోకపోతే చేతుల మీద తన్నుతూ '' ఈ తెలివి దుమ్ములో ఆడుకుంటానన్నప్పుడుండాల'' అని అమ్మ అరిచేది. రంజాన్ నెల నేనొస్తున్నానని 'నెలవంక'తో కబురంపితే ఆ నెలవంక వైపు చేతులు చాస్తూ గల్లీ అంతా ఈ మోటు నుంచీ ఆ మోటు దాకా కేరింతలు కొడ్తా పరిగెత్తేటోళ్ళం. మొహర్రం నెలలో పదిరోజులు 'పీర్ల'ను ఎత్తుకొని తిరిగేవాళ్ళం. ప్రతి ఇంటిముందు ఆగినపుడు అమ్మలక్కలంతా మేమే నిజమైన పీర్‌సాహెబ్‌లమన్నట్టు భక్తిగా చూసేవాళ్ళు. ఈ జ్ఞాపకాలు వదిలి, ఈ గల్లీలొదిలి పోవాల్సి వస్తోంది'' ఖాసి మనసు బాధతో మూల్గింది. సర్రున కళ్ళలోకి నీళ్ళను తోడింది.

ఆ సమయంలో మౌనంగా.. అచేతనంగా.. జ్ఞాపకాల్లో పడిపోయిన తమ్ముడు లాంటి ఖాసింను గమనిస్తూనే నిండిన నీళ్ళబిందెని నడుముపై మోసుకుని చిన్నగా నవ్వుతూ ఖాసిం వద్దకు వచ్చి '' ఏం ఖాసిం అలా వున్నావ్? ఈపొద్దు బండి బేయలేదా?'' అని వాత్సల్యం నిండిన గొంతుతో అడిగింది కుల్సుం ఖాలా.

ఆమె పిలుపు విని సుదీర్ఘమైన ఆలోచనల నుండి బయటపడి ముక్తసరిగా ''ఏమీ లేదు'' అని బదులిచ్చాడు ఖాసిం. అతనలా అనడంతో ఖాసిం సాధారణ స్థితిలో లేడనిపించింది కుల్సుం ఖాలాకు.

''నీ బాధేందో చెప్పరాదా?'' అని మళ్ళీ ఒత్తిడి చేసింది కుల్సుం ఖాలా. నీ బాధేందో చెబితే నా చేతనైనంత సాయం చేస్తా అన్న అర్థం ధ్వనించిందామె మాటలో.

''ఏమీ లేదు. ఇల్లు ఖాళీ చేసెయమన్నాడు రహంతుల్లా'' అన్నాడు ఖాసిం.

''ఏం పోయేకాలం?'' ఆశ్చర్యం, కోపం మిళితమైన స్వరంతో అన్నది ఖాలా.

''ఈ ఇల్లు పగలగొట్టేసి ఈడ్నె మూడంతస్థుల మిద్దె బేస్తాడంట'' కసిగా అన్నాడు ఖాసిం.

''వాని గోరి కట్టుకోమను'' అంతే కసిగా చెప్పింది కుల్సుం ఖాలా.

ఇంతలో వీధి చివరి మలుపులో బండి తోసుకుంటూ ప్రవేశించాడు ఖాసిం కొడుకు అబ్దుల్. అది చూసి ''మళ్ళా మాట్లాడ్తాలే ఖాలా'' అని ఆమెకి చెప్పి ఇంట్లోకి వెళ్ళాడు ఖాసిం.

''ఇన్ని సంవత్సరాలు కలిసి అన్యోన్యంగా బాధలూ కష్టాలు పంచుకున్న మమ్మల్ని విడిపోయే పరిస్థితి కల్పిస్తాడా రహంతుల్లా'' అని తిట్టుకుంటూ కుల్సుంఖాలా తనింట్లోకి వెళ్ళిపోయింది.

* * *

రాత్రయ్యింది.

అబ్బా కొడుకులు ఇంటి విషయమై తర్జన భర్జన పడుతూనే వున్నారు. వాళ్ళిద్దినీ ఆ స్థితిలో చూస్తున్నందుకు ఫాతిమాకు బాధగా వుంది. ముఖ్యంగా మామయ్యకు ఆ యింటితో వున్న మానసికానుబంధం ఎటువంటిదో ఆమెకు బాగా తెలుసు. అనేకమార్లు ఆ ఇంటి జ్ఞాపకాలను మామయ్య తనతో చాలాసార్లు పంచుకునే వారు.

భోజనానికి రమ్మని ఇద్దరినీ ఆహ్వానించిందామె. తండ్రితో వాదులాటలో మునిగివున్న అబ్దుల్ 'కాసేపు ఆగమన్నట్టు' సైగ చేసాడామెకు.

''ఇంత బేర్న ఇల్లు దొరకడం అట్లా వుంచు. బాడుగలు ఎట్లా వుండాయనుకుంటున్నావ్. అదీగాక మనకున్న గిరాకీలన్నీ ఈ చుట్టుపక్కాలే కాలబడినాయి. మళ్ళా ఇంగోచోటికి పోయి గిరాకీలు ఎతుక్కోవాలంటే మాటలా? ఇప్పుడే హళ్ళికి హళ్ళి, సున్నకు సున్న అన్నట్టేడిసింది యాపారం'' అంటూ తల విదుల్చుకున్నాడు అబ్దుల్.

''బాడుగ సరేరా. అడ్వాన్సులు కట్టొద్దా. దాని కోసరం మల్లా అప్పు చేయాలి. ఎట్టబ్బా'' అంటూ కణతలు నొక్కుకున్నాడు ఖాసిం.

''ఈ కొంపకే అరౌండలిస్తున్నాం. ఇంకా ఎక్కువ పెడితేగాని ఈ చుట్టూ పక్కల కొంపలు దొరకవు. అన్నీ గట్టి మిద్దెలే కాలబడి సచ్చినాయి. తోపుడు బండ్లకే గాండ్లు సరిగ్గా లాక నిక్కుతా నీల్గుతా తోసుకుంటుండాం. గట్టిమిద్దెల్లో మనమెప్పుడు కాపురాలు పెట్టాలా? బండ్లెట్టా బేయాలా? యాపారాలెట్టా చేయాలా?'' అన్నాడు ఖాసిం కొడుకు అబ్దుల్.

ఫాతిమా మళ్ళీ పిలిచింది భోజనాలకు రమ్మని. ఈ సమస్యకు పరిష్కార మార్గమేదో కనుచూపు మేరలో కానరాని ఖాసిం 'నాకొద్దు' అనేసి బయటికెళ్ళి పోయాడా రాత్రి సమయంలో.

పెళ్ళయిన నాటి నుండి ఇరుగు పొరుగుతో బాగా కలగలిసి పోయిన ఫాతిమాకు కూడా ఈ ఇల్లు వదిలిపెట్టను మనసొప్పడం లేదు.

అవసరానికి పలికే మనుషులు ఈ కాలంలో యాడ దొరుకుతారు. ఆ ఆలోచన రాగానే ఆమె వెన్నులో చలిపుట్టింది.

* * *

ఖాసిం బండిమీద కూర్చున్నాడు.

ఆకాశం మీద వెన్నెల ఇంటిముందు కల్లాపి చల్లినట్టుగా వుంది. అక్కడక్కడా మిణుకు మిణుకుమంటున్న నక్షత్రాలు నిఖా రోజు తన భార్య కట్టుకున్న ఎర్రచీర మీద అద్దిన చమ్కీల్లా అనిపించాయి ఖాసింకు. భార్య గుర్తుకు రావడంతో మనసు బరువెక్కింది. కన్నీళ్ళు ఎగదన్నుకొచ్చి కను కొలుకుల్లో నిలబడ్డాయ్.. ఎపుడెపుడు దూకుదామని. చూస్తున్న దృశ్యం మసకబారింది. కన్నీళ్ళు తుడుచుకున్నాడు.

''ఏమే! నువ్వు తిరిగిన ఇల్లు వదిలేసిపోతున్నాం. నీ ఆత్మ ఈడనే తిరుగుతుంటాదని తెలుసు.. అయినా...'' భార్యతో మనసులోనే మాట్లాడాడు ఖాసిం.

బండిదిగి పక్కింటి వెల్డర్ ఖాదర్ భై కోసం కేక వేశాడు. అప్పుడే భోజనాలు ముగించి భార్యతో ఏదో మాట్లాడుతున్న ఖాదర్ భై స్నేహితుని పిలుపు విని బయటికొచ్చాడు. ''ఇప్పుడే నీ గురించే మాట్లాడుకుంటున్నాం. ఇంతలో నువ్వే పిల్చినావ్. నా భార్య నీ గురించి ఇప్పుడే చెప్పినాది. విని బాధపడినా ఖాసిం'' అని స్నేహితుడి భుజమ్మీద చేయివేశాడు ఖాదర్ భై.

''నీకెవరన్నా తెల్సివుంటే ఇల్లు చూస్తావా ఖాదర్ భై'' అర్థిస్తున్నట్టుగా అడిగాడు ఖాసిం.

**''బాధపడాకు ఖాసిం. ఎట్లా రాసిపెట్టి వుంటే అట్లా జరుగుతుంది. ఇన్ని రోజులే నువ్వీడ వుండాలని నీ కిస్మత్‌లో వుంది. అట్లాగే జరుగుతాంది. నీ చేతుల్లో, నా చేతుల్లో ఏముందీ? అంతా అల్లా లీల!'' వేదాంతధోరణిలో ఖాసింను అనునయించడానికి ప్రయత్నించింది ముసలావిడ. అమితమైన వాత్సల్యం నిండిన ఆమె మాటలు ఖాసింను కదిలించేసాయి.**

''నాకు తెల్సీ ఈ చుట్టుపక్కల యాడా లేనట్టే. ఉన్నా కూడా బాడుగలు బరువు. నువు భరాయించలేవు. అయినా గాని నా ప్రయత్నం నేను చేస్తాలే'' అని ఖాదర్‌భై భరోసా ఇచ్చాక ఖాసిం అతనికి సలాం కొట్టి మళ్ళీ బండిమీదికొచ్చి కూర్చున్నాడు. వారిరువురి సంభాషణ వినిందేమో కుల్సుం ఖాలా బయటికొచ్చింది. ''ఏం ఖాలా! నిద్రపోలా?'' అని ప్రశ్నించాడు ఖాసిం తెచ్చిపెట్టుకున్న నవ్వుతో.

'' ఆ! యాడ నిద్రలే ఖాసిం. ముసలోడు పోయి నాక ఆయప్పతో పాటే నిద్రకూడా పోయినాది'' ఆ వంకన భర్తను గుర్తుచేసుకుంది ఆమె, ఖాసిం భుజమ్మీద చేయివేస్తూ.

ఆ స్పర్శలో ఖాసింకు తల్లి లాలింపు కనిపించింది. ఏడుపు ఉప్పొంగి వచ్చింది. అది కనిపెట్టిన కుల్సుం ఖాలా భుజమ్మీది ఆమె చేతిని ఇంకా గట్టిగా అదుముతూ ''బాధపడాకు ఖాసిం. ఎట్లా రాసిపెట్టి వుంటే అట్లా జరుగుతుంది. ఇన్ని రోజులే నువ్వీడ వుండాలని నీ కిస్మత్‌లో వుంది. అట్లాగే జరుగుతాంది. నీ చేతుల్లో, నా చేతుల్లో ఏముందీ? అంతా అల్లా లీల!'' వేదాంతధోరణిలో ఖాసింను అనునయించడానికి ప్రయత్నించింది ముసలావిడ. అమితమైన వాత్సల్యం నిండిన ఆమె మాటలు ఖాసింను కదిలించేసాయి.

''ఇట్లాంటి మనుషుల్ని ఇడిసిపెట్టి పోవాల్నా నేను'' అనే భావం హృదయంలో మొలకెత్తింది. ఆ భావన ఖాసింను ఇంకా ఉక్కిరి బిక్కిరి చేస్తోంది.

''షావుకార్లకు ఎప్పుడెట్లాంటి ఆలోచనలొస్తాయో? మనలాంటోళ్ళం ఏం అర్థం చేసుకుంటాం. అర్థం చేసుకున్నా ఏం చేయగలం. వాళ్ళకు ఆస్తులూ వుంటాయి, ఆస్తులు పెంచుకునే ఆలోచనలూ వుంటాయి. మనకు ఆలోచనలన్నీ రెండుపూటల తిండి చుట్టే తిరుగుతుంటాయి''

ఖాసిం మౌనంగా కుల్సుం ఖాలా మాటలు వింటున్నాడు.

గతంలో కుల్సుం ఖాలా వాళ్ళు తనను ఆదుకున్న సందర్భాలను నెమరువేసుకుంటున్నాడు.

తన భార్య మంచాన పడి వైద్యం కోసం నానా తంటాలు పడుతున్నప్పుడు కుల్సుం ఖాలా, ఆమె బంధువుల వద్ద అప్పు ఇప్పించింది. ఇప్పటి వరకూ ఆ అప్పు తీర్చలేక పోయాడు. అప్పుల వాళ్ళు ఇంటి వద్దకొచ్చి ఖాసింను నిలదీసిన ప్రతిసారీ కుల్సుం ఖాలా వాళ్ళకేదో ఒకటి సర్దిచెప్పి పంపిస్తూనే వుంది. తననూ, తన బీదరికాన్నీ బాగా అర్థం చేసుకుని చేదోడు వాదోడుగా వున్న వాళ్ళల్లో కుల్సుం ఖాలా ఒకటి. ఖాదర్ భై రెండోవాడు.

''సుఖ దుఃఖాలను ఇలా పంచుకునే మనుషులు దొరకాలంటే'' ఖాసిం గుండె ఝల్లుమంది. ఆకాశం మేఘావృతమైనట్టు ఒకరకమైన బాధ ఖాసింను చుట్టుముట్టింది. కుల్సుం ఖాలా చేతులను గబుక్కున దొరకబుచ్చుకుని భోరున విలపించాడు ఖాసిం. ఈ పరిణామాన్ని ఏ మాత్రం ఊహించని కుల్సుం ఖాలా ఖిన్నురాలయ్యింది. ఖాసిం భుజం చుట్టూ చేతులేసి గట్టిగా పట్టుకుంది. ఖాసిం కొడుకు అబ్దుల్లా కోసం కేకవేసింది. ఏ ఉపద్రవం ముంచుకొచ్చిందోనని పరుగున బయటికొచ్చాడతడు. ఫాతిమా కూడా భర్త వెంట వచ్చింది.

తండ్రిని ఆస్థితిలో చూసిన అబ్దుల్‌కు రహంతుల్లా మీద ఎక్కడా లేని ఆగ్రహం తన్నుకొచ్చింది. వెంటనే రహంతుల్లా మీద బండబూతులు లంకించుకున్నాడు.

''నువ్వెందుకు ఏడుస్తాండవ్ నాయనా! నిన్నిట్టా చేసినందుకు పాపంలో పడి ఆ నా కొడుకే పోతాడు. ఆ నా కొడుక్కు యాడాలేని స్థలమంతా కావాల్నొస్తాంది. మనం రోడ్లమీద పడినా వానికేం బాధ. బిల్డింగ్‌ల మీద బిల్డింగ్‌లు బేసుకుని మాబోటోళ్ల నోట్లో మట్టికొడతాండాడు గబ్బు నా కొడుకు. నువ్వేడ్చాకు నీ ఉసురు తగిలి వాడేడ్చాల'' అని నిప్పులు చెరిగాడు అబ్దుల్.

ఈ గలాభాకి వీధిలో జనం పోగయ్యారు. గుసగుసలు మొదలయ్యాయి. ఇల్లు ఖాళీ చేయడానికింత రాద్ధాంతమా అని కొందరనుకుంటే, వాస్తవంగా ఖాసిం పరిస్థితి ఎరిగిన మరికొందరు అతనిపై జాలిపడ్డారు. అందరికంటే ముందు ఖాదర్‌భై స్పందించి, ఈ విషయం రహంతుల్లా వరకూ పాకిందంటే ఖాసిం కొడుకును ఉప్పుపాతరేస్తాడు.

''నోర్మూయరా గాడిదా! వాని ఇల్లు వాడిష్టం. మధ్య నీ సొమ్మేం పోయిందీ? నువిట్టా ఆయప్ప మీద ఎగుర్తాన్నావ్ అని తెలిసిందనుకో ఇల్లే కాదు ఊర్లోనే యాడా లేకుండా చేస్తాడు జాగ్రత్త'' అన్నాడు

ఖాదర్‌భై.

తండ్రిని ఆ పరిస్థితిలో చూసి వచ్చిన ఆవేశంతో తానేం మాట్లాడాడో, దాని పర్యవసానం ఏం కాగ లదో అర్థమయ్యింది అబ్దుల్‌కు. గతుక్కుమని గమ్మున లోపలకెళ్ళిపోయాడు. మామయ్య దీనస్థితికీ, భర్త అరుపులకూ అప్పటికే నిర్ఘాంతపోయి వున్న ఫాతిమా మామయ్య చేతులు పట్టుకొని లోపలికి తీసుకుని పోయింది. ఖాసిం మౌనంగా కోడలిని అనుసరించాడు. ఆమె మామయ్యను మంచమ్మీద కూర్చో బెట్టింది. ఖాసింభై సుపరిచితుడైన ఆత్మీయుణ్ని నలుగురు నాలుగు ధైర్యం మాటలు నూరిపోసి వెళ్ళారు. ఖాదర్‌భై, కుల్సుం ఖాలా చాలాసేపు అక్కడే వున్నారు. అనగలిగినది వాళ్ళు చెప్పి వెళ్ళారు.

టన్నులకొద్దీ బరువును ఒంటిచేత్తో లాగినట్టు ఆ రాత్రిని లాగాడు ఖాసిం.

* * *

ఆ రోజు మధ్యాహ్నం భోజనాల వేళ. ఖాసిం, ఖాదర్‌భై ఇంటికొచ్చాడు. "ఖాదర్‌భై! ఇల్లేమన్నా చూసినావా?" అనడిగాడు.

"ఆ! ఒకటీ, రెండు చోట్ల అడిగినా. యాడ చూసినా వెయ్యికి తక్కువ గాకుండా కొంపల్లేవ్. ఎట్లా చేస్తాం. తను చూసింది చెప్పాడు ఖాదర్‌భై.

"అంత బాడుగైతే కష్టం భై. నేనూ పొద్దట్నించీ అదేపని మీద వుండా. యాడికి పోయినా గట్టిమిద్దెలే వుండాయి. యాడా పాకల్లేవ్. కొట్టాల్లేవ్. నీది, నాది, కుల్సుం ఖాలాది, యాకూబ్‌ది.. ఐదో పదో వున్నారు మన బోటోళ్ళు. అంతే. మేం ఈ ఊరికొచ్చినప్పుడు ఈ చుట్టుపక్కలంతా పాకలే ల్యాకపోతే సొడుమిద్దెలే వుండేవి. బండెన్ సాహెబ్ గారిదొక్కటే పెద్దిల్లు. మిగతా వాళ్ళంతా యాడికిపోయినారూ, ఎప్పుడు పోయినారూ, కొత్త కొత్త వాళ్ళంతా ఎప్పుడొచ్చి చేరి నారూ మా గమనంలోనే లేదు చూడు" ఆశ్చర్యంగా, తమ దృష్టికి ఏ మాత్రం తగలని ఓ పరిణామాన్ని గుర్చి చెప్పాడు ఖాసిం.

"మనోళ్ళు చానామంది సొదీలకు పోయివచ్చి గట్టిమిద్దెలేసుకున్నారనుకో.. సగానికి సగం మంది ఇప్పుడీడ బయటోళ్ళే కానొస్తున్నారు. చానామంది పెన్నానగర్‌లో చేరినారు" తనకు తెలిసొచ్చిన ఇంకో విషయం గుర్చి చెప్తూ పెన్నానగర్ గుర్తుకు రావడంతో "అవు ఖాసిం పెన్నానగర్‌లో దొరకచ్చు చూసొస్తామా?" అని ఒక దారి చెప్పాడు ఖాదర్‌భై.

"వద్దు ఖాదర్‌భై! పెన్నానగర్ ఈడ్నించి చానా దూరమైపోతాది. అందులో అది పక్కీర్ రెడ్డి ఏరియా. ఇరవైనాలుగ్గంటలూ ఏదో గలాటా కొట్లాడుకుని సావాల. ఆడికి పోయినామంటే పక్కీర్‌రెడ్డి మనుషుల మాదిరే బ్రతకాల. అది నా వల్ల కాదు" అన్నాడు ఖాసిం.

ఆ మాటల్లోని నిజాన్ని గ్రహించి "ఊరు మాత్రం రోజంతా పెరుగుతోంది. మనలాంటోళ్ళకు మాత్రం కొంపలు కరువే. ఆ గాసిం.. నీకింకో విషయం తెలుసా? రహంతుల్లా ఇంటి వెనకాల వున్న కటిక కరీం స్థలం కూడా కొ నాడట. నీ ఇంటి స్థలం, ఆ స్థలం రెండూ కలిపి ంచి ఆడిదాకా ఇండ్లు కట్టి బాడుగలకియ్యడాని ప్లానేసినాడుట!" అన్నాడు ఖాదర్‌భై ఇంకొంత సమాచారం గుర్తొచ్చి.

* * *

కాసేపటికి అబ్దుల్ ఇంటికొచ్చాడు. ఇల్లు వెతకడంలో భాగంగా ఆరోజు అబ్బా కొడుకులిద్దరూ బండ్లు వేయలేదు. కొడుకు ఇంట్లోకి అడుగు పెడుతూనే ఆత్రుతగా "ఏమయ్యిందిరా?" అనడిగాడు. "ఆ చూసినా" సమాధానమిచ్చాడు అబ్దుల్.

"యాడా?" మళ్ళీ అడిగాడు ఖాసిం.

"కసువుదిబ్బల కాడ" సమాధానమిచ్చాడు అబ్దుల్.

"నీకేమన్నా మెదడు ఉండాదా? కసువు దిబ్బలుండేది ఊరిబయట కదా. అక్కడుండేదంతా మాలా మాదిగలూ" ఆశ్చర్యాన్ని ప్రకటించాడు ఖాసిం.

"నేను ముసల్మాను పుట్టుకకు పుట్టినారా. ఆడికి రాను" తెగేసి చెప్పాడు ఖాసిం.

"రాకపోతే ఈణ్ణే ఛస్తావా? ఐదొందలకూ, రెండొందలకూ కొంపలు దొరికే కాలం పోయింది. ఈ ఊరు ఇక మాకోసం కాదు. ఇదంతా షావుకార్ల రాజ్యం. ఈడ బీదవాళ్ళకు స్థలం లేదు. స్థలాలన్నీ వాళ్ళు ఆక్రమించుకొని మనల్నంతా ఊరిబయటకు తోల్తాండారు. చూల్యా ఈ పదేళ్ళలో ఎన్ని బిల్డింగ్‌లు లేసినాయె. అంతెందుకు స్టేట్‌బ్యాంక్ కట్టిన స్థలంలో

"మనోళ్ళు చానామంది సొదీలకు పోయివచ్చి గట్టిమిద్దెలేసుకున్నారనుకో.. సగానికి సగం మంది ఇప్పుడీడ బయటోళ్ళే కానొస్తున్నారు. చానామంది పెన్నానగర్‌లో చేరినారు" తనకు తెలిసొచ్చిన ఇంకో విషయం గుర్చి చెప్తూ పెన్నానగర్ గుర్తుకు రావడంతో "అవు ఖాసిం పెన్నానగర్‌లో దొరకచ్చు చూసొస్తామా?" అని ఒక దారి చెప్పాడు ఖాదర్‌భై.

ఇంతకు ముందు యానాదోళ్ళు, సుగాలోళ్ళు ఉన్నారు. వాళ్ళిప్పుడు యాడుండారనుకుంటున్నావ్. తలా వో దిక్కు పోయినారు. ఏండ్ల నుంచి బతుకు తాండే మనలాంటోళ్ళను గవర్నమెంటోళ్ళు కొంత, రహంతుల్లా లాంటోళ్ళు కొంత నాశనం చేస్తాండారు అర్థం చేసుకో" కొడుకు కోపంగా అంటున్న ఆ మాటలను మౌనంగా వింటున్నాడు ఖాసిం.

మొన్నామధ్య శెట్టిగారి స్మశాన స్థలం ఆక్రమించుకున్నారని మాల మాదిగల కొంపలు కూలగొట్టినారు. గుర్తుందా? వాళ్ళు ధర్నాలు, స్ట్రైకులూ చేస్తే లాఠీలతో చావబాది ఊరి బయట కసువు దిబ్బల కాడికి తరిమినారు. నా దోస్త్ కొండయ్య ఆడ్నే వుండేది. వాడే స్థలం చూపినాడు. ఆడికి పోయి పాక చేసుకోవాల" అని వున్న విషయం ఏకరువు పెట్టాడు అబ్దుల్.

ఖాసిం తల గిర్రున తిరిగింది. "మాల మాదిగల్లో మనం యాడ కలుస్తాంరా" అన్నాడు ఇబ్బందికరంగా.

"వాళ్ళలో నిన్ను కల్సిపోమనల్యా! వాళ్ళతో పాటు వుండాలంటున్నానంతే. వేరే దారి లేదు. శెట్టిగారి స్మశానంలో మనోళ్ళు కూడా చాలామందే వున్నారు. వాళ్ళు కూడా ఇప్పుడు కసువు దిబ్బల్లోనే బతుకుతాండేది. వాళ్ళకు లేని పట్టింపు నీకెందుకూ?" ప్రశ్నించాడు అబ్దుల్.

ఖాసిం చిన్నప్పట్నుంచీ ముసల్మానుల వాతావరణంలో పెరిగినా, అబ్దుల్ అలాకాదు. మార్కెట్టులో చాలామంది మాలామాదిగ కూలీల్లో మంచి దోస్తులున్నారు. కానీ ఖాసింను ఏదో సంశయం పీడిస్తోంది. ఈ సమయంలో భరోసా దొరకలేదు. భద్రత కనపడలేదు. అందుకే అబ్దుల్ గట్టి నిర్ణయమే తీసుకున్నాడు. తండ్రి ఇంకా ఏదో ఆలోచిస్తూ వుండడాన్ని గమనించి ఇలా అన్నాడు...

"బీదోళ్ళు యాడున్నా బీదోళ్ళే. షావుకార్లంతా యాడున్నా షావుకార్లే. మనం బతికినా, సచ్చినా పట్టించుకునేటోళ్ళు యాడుంటారో ఆణ్ణే మనమూ వుంటాం. ఏం! మీ రహంతుల్లా నువ్వు తోటి ముసల్మానువని కనికరం చూపినాడా? వానికంటే ఆ మాల కొండయ్యే నయం. స్థలమన్నా చూపినాడు" అనేసి తండ్రి నిర్ణయాన్ని కూడా అడగక ఫాతిమాను సామాన్లు సర్దమని పురమాయించాడు.

తన కొడుకు మాట్లాడిన మాటల్లోని 'సత్యం' బోధ పడడానికి ఖాసింకు కొంతకాలం పట్టొచ్చు. లోపలెంత వ్యతిరేకత వున్నా ప్రస్తుతానికి చేయగలిగిందేమీ లేదు.

* * *

ఖాసిం కాపురం కసువు దిబ్బల్లోకి మార్చి నాలుగు నెలలయ్యింది. కూరగాయల వ్యాపారం బరువై వదిలేసాడు. అబ్దుల్ మాత్రం కూరగాయల మార్కెట్‌లోనే కూలిగా చేరినాడు. ఖాసిం ఆరోగ్యం బాగా క్షీణించింది. ఆ యింటి జ్ఞాపకాలింకా అతని మనసును వీడిపోలేదు. చుట్టు పక్కల ప్రజలంతా కొత్త అతిథిని బాగా చూసుకుంటున్నారు.

ఆ రోజు...

ఖాసిం ఇంటిబయట శిథిలావస్థకు చేరిన తన తోపుడు బండి మీద కూర్చొని బీడీ కాలుస్తున్నాడు. ఖాదర్‌భై అటుగా వచ్చాడు. అతన్ని చూసిన ఆనందంలో " ఏం ఖాదర్‌భై! ఎట్లా వుండారు? నీభార్యా పిల్లలు బాగుండారు కదా" అంటూ ప్రశ్నల వరద పారించాడు.

"అంతా బాగున్నార్లే గాని, నువ్వేంది బాగా చిక్కిపోయినావు? ఈడంతా నిన్ను బాగా చూసుకుంటున్నారా?" అంటూ ఎదురు ప్రశ్నలు వేశాడు ఖాదర్‌భై.

"కొత్తలో కొంత భయపడినా గానీ ఇప్పుడంతా సర్దుకుంది. బాగా చూసుకుంటున్నార్లే. కొండయ్య లాంటి వాళ్ళు అక్కడ వున్నప్పుడు మీరెలా చూసుకుంటున్నారో అట్లాగే చూస్తున్నారు. మతం ఒక్కటే తేడా" అన్నాడు ఖాసిం.

ఖాదర్ భై చాలా సేపు మౌనంగా కూర్చున్నాడు. ఫాతిమా వచ్చి కుశల ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టుకొని వెళ్ళింది.

"ఏమయ్యింది ఖాదర్‌భై అట్లా వుండావ్? ఏమైనా ఇబ్బంది వచ్చిందా" అతని వాలకం చూసి అనుమానమొచ్చి అడిగాడు ఖాసిం.

"ఖాసిం! నాక్కూడా ఇల్లు చూడు" గద్గద స్వరంతో మెల్లగా చెప్పాడు ఖాదర్‌భై.

ఖాదర్‌భై కళ్ళల్లో రహంతుల్లా ప్రతిబింబం ఒక్క క్షణం కనబడి మాయమైంది.. వికృతంగా నవ్వుతూ...

ఖాసిం అవాక్కయిపోయాడు.